## మినీకథ

# ఓ స్త్రీ! రేపు రా!!

ఆ రోజు అమావాస్య. కరెంట్ లేకపోవడంవల్ల అంతా కారుచీకట్లు. సమయం సరిగ్గా పన్నెండు. కావేరి బస్సుదిగి తాతగారింటి వైపు నడిచింది. తలుపు తట్టింది. లోపల గుసగుసలే కాని, తలుపుతెరవడంలేదు. కొంచెం ముందుకొచ్చి చూసేసరికి "ఓ స్త్రీ రేపు రా" అన్న అక్షరాలు వంకర టింకరగా తలుపు మీద రాసి వున్నవి కనిపించాయి. అది చూసి వెనుదిరిగింది కావేరి. 'ఉదయం బస్‌కే వస్తానని చెప్పి రాత్రి బస్‌కు వచ్చాననా ఈ అలక. అవునులే! బస్ మిస్ అయిందని వీళ్ళకేం తెల్సు? ఈ వీధి మొత్తం 'ఓ స్త్రీ రేపు రా' పెట్టారేమిటి? కొంపతీసి తాతగారే అందరిళ్ళకు వ్రాశాడా నాపై కోపంతో!' సన్నగా గొణుక్కుంది కావేరి. కావేరి నల్లగా వుంటుంది. తెల్లచీర కట్టుకుంది కాబోలు, ఆ చీకట్లో ఆ చీర ఒక్కటే కనిపిస్తుంది. ఆమె ముఖం, తలవెంట్రుకలు ఒకే లాగ వుండడంవల్ల అసలు మొహమే కనిపించడం లేదు.

వెంకన్న గారిల్లు మెల్లిగా తెరచుకుంది. కావేరిలో కొంచెం ఆశ మెదిలింది. వెంకన్న అడుగులో అడుగు వేసుకుంటూ భయం భయంగా బయటికొచ్చాడు. "వెంకన్నా" అంటూ కేకేసింది కావేరి సరిగా వినిపించదేమోనని. వెంకన్న కావేరిని పైకి, క్రిందికి చూసి ఒక్క ఉదుటున లోపలి కెళ్ళి తలుపేసుకున్నాడు. తనని చూసి ఎందుకిలా చేశాడు అని మరోసారి ఆశ్చర్యపోయింది కావేరి.



'నా సంగతంతా తెలుసుకొని నన్ను ఆదరించేవాడు ఒక్కడే రంగయ్య మామ. అతనింటికి వెడితే బావుంటుంది!' అనుకొని రంగయ్య మామ ఇంటి తలుపు తట్టింది. అంతే. లోపలి నుండి రంగయ్య "చచ్చాన్రా దేవుడోయ్" అని అరిచాడు. "నేను మామా కావేరిని" అంది కావేరి. "కావేరంటండీ! వెళ్ళి తలుపుతియ్యండి" అంది రంగయ్య భార్య సీతమ్మ.

"ఇలాగే తెలిసిన వారి పేర్లు చెబుతుందటే దెయ్యం ముండ" అని సీతమ్మ చెవిలో గొణిగాడు రంగయ్య. 'ఇక లాభంలేదు. ఈ రాత్రి దేవాలయంలో గడుపుతాను!' అని దేవాలయం వైపు దారి తీసింది కావేరి. అప్పుడే బయటికొచ్చిన రత్నాలు కావేరిని చూసి లోపలికి పరుగు తీసింది. తలుపు వేయడం మరిచిపోయి కావేరి దేవాలయంలో నిద్రలోకి జారుకుంది.

* * *

మర్నాడు రచ్చబండ దగ్గర గ్రామపెద్దకు తమ అనుభవాలు చెబుతున్నారు రంగయ్య, రత్నాలు, వెంకన్నలు.

"రాత్రి నా ఇంటికి వచ్చి తలుపు తడుతూ నేను కావేరిని అంది దెయ్యం ముండ" అన్నాడు అక్కసంతా మాటలలో తెలుపుతూ రంగయ్య.

"నీ ఇంటి తలుపు తట్టడమేంటోగాని, నేను మొత్తం రూపాన్నే చూశాను. ఆ దెయ్యానికి తలకాయ లేదు!" అంది రత్నాలు ఆశ్చర్యంగా.

"అసలు నువ్వు చూశావుగాని, ఆ దెయ్యం నన్ను పిలిచింది కూడా!" అన్నాడు ఇంకా భయం తగ్గని వెంకన్న.

తాతగారి దగ్గరకు మెల్లగా వచ్చిన కావేరి "ఏమిటయ్యింది?" అని అడిగింది.

"రాత్రి మన వీధికి దెయ్యం ఒచ్చిందట" అన్నాడాయన తాపీగా.

తానేనని చెప్పలేక ముసిముసిగా నవ్వుకుంది కావేరి.

—ఎ. రాజశేఖర్ శర్మ


ఉత్తమ పాఠకులకు
అత్యుత్తమ కానుకలు!
చదివితే...చదివించండి!

కొమ్మనాపల్లి గణపతిరావు
తధిగిణతోం (డైరెక్ట్ నవల)

చందు సోంబాబు
వెన్నెలలో అగ్నిపూలు (డైరెక్ట్ నవల)

దాట్ల నారాయణ మూర్తిరాజు
అరచేతిలో నరకం (ఉదయం డైలీ సీరియల్)

జి.వి.సుబ్బయ్య
డెత్ బార్డర్

శ్రీ శ్రీనివాస పబ్లిషింగ్ హౌస్
ఎ.టి. అగ్రహారం
గుంటూరు-4



నూతన యవ్వనం పొందండి

సంతానవంతులుకండి!



చర్మ వ్యాధుల నుండి విముక్తులుకండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు ఆయుర్వేద చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:* ప్రతి ఆదివారం భీమవరం-షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు.
* ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి-హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

డా డి. మార్కండేయులు

ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్

పార్కు రోడ్, గుడివాడ - 521 301

ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540